RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 487 గురువారం 10 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana



## సౌర విప్లవం

81 గ్రామాలు ఇక పూర్తి సౌర విద్యుత్ గ్రామాలు!

వ్యయ భారం, ప్రభుత్వాల సహకారం

రూ. 1,273 కోట్లతో భారీ ప్రాజెక్టుకు రెడ్కో టెండర్లు

వ్యవసాయదారులకు అదనపు ఆదాయం, గృహాలకు ఊరట

పైలట్ పథకం విజయవంతమైతే, రాష్ట్రవ్యాప్తంగా అమలు

*16,840 వ్యవసాయ బోర్లు, 40,349 ఇళ్లకు సౌర ఫలకాలు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో బోరుకు 7.5 కిలోవాట్ల సామర్థ్యం గల సౌర ఫలకాలను ఏర్పాటు చేస్తారు. ఉత్పత్తి అయిన విద్యుత్‌ను బోరుకు వాడుకున్న తర్వాత, మిగిలిన విద్యుత్‌ను సాధారణ గ్రిడ్‌కు సరఫరా చేయవచ్చు. ఈ విధంగా సరఫరా చేసిన ప్రతి యూనిట్‌కు డిస్కంలు రూ. 3.13 చొప్పున బోరు యజమానికి చెల్లిస్తాయి. ఇది రైతులకు పంటల సాగుతో పాటు అదనపు ఆదాయాన్ని కూడా అందిస్తుంది. 7.5 కిలోవాట్ల సామర్థ్యంతో ఫలకాలను ఏర్పాటు చేయడానికి దాదాపు రూ. 4.50 లక్షల వరకు ఖర్చవుతుందని అంచనా. ఇందులో 30 శాతం కేంద్రం రాయితీగా ఇస్తుంది. మిగిలిన సొమ్మునంతా రైతుల తరఫున రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా సౌర కంపెనీలకు చెల్లిస్తుంది. ఇది రైతులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.*

హైదరాబాద్, జూలై 9

తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. రాష్ట్రంలోని 81 గ్రామాలను సంపూర్ణ సౌర విద్యుత్ గ్రామాలుగా మార్చేందుకు రంగం సిద్ధమైంది. రూ. 1,273 కోట్ల భారీ వ్యయంతో చేపట్టిన ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు రెడ్కో టెండర్లను ఆహ్వానించింది. ఈ పథకం విజయవంతమైతే, ఈ గ్రామాల్లో ఇకపై కరెంటు బిల్లుల భారం పూర్తిగా తగ్గుతుంది. ఈ భారీ ప్రాజెక్టుకు మొత్తం రూ. 1,273 కోట్లు కేటాయించారు. ఇందులో కేంద్ర నూతన ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ రూ. 400 కోట్లు రాయితీగా అందించనుంది. మిగిలిన రూ. 873 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. ఇది ప్రభుత్వాల మధ్య సమన్వయానికి, పునరుత్పాదక ఇంధన వనరుల పట్ల వాటి నిబద్ధతకు నిదర్శనం. రెడ్కో సంస్థ జూలై 24లోగా టెండర్లను దాఖలు చేయాలని సూచించింది. ఈ పథకంలో భాగంగా, 16,840 వ్యవసాయ బోర్లు, 40,349 ఇళ్లకు సౌర ఫలకాలు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో బోరుకు 7.5 కిలోవాట్ల సామర్థ్యం గల సౌర ఫలకాలను ఏర్పాటు చేస్తారు. ఉత్పత్తి అయిన

మిగతా 2లో

ఆ మూడు దేశాల కలయిక

## భారత భద్రతకు ముప్పు

పాక్ గడ్డపై చైనా ఆయుధ తయారీ యూనిట్లు

చైనాతో పాక్ వ్యూహాత్మక స్నేహాన్ని మరువకూడదు

చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్

చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల కలయిక భారత్ సుస్థిరత, భద్రతకు తీవ్ర సవాళ్లను సృష్టించగలదని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యానించారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని పలు దేశాల్లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని అదునుగా చేసుకొని, వాటిపై విదేశీ శక్తులు పట్టును పెంచుకునే ముప్పు ఉందన్నారు.

2



## హెచ్‌సీఏ అధ్యక్షుడు అరెస్టు

గత ఐపీఎల్ సీజన్‌లో టికెట్ల వివాదం

సన్‌రైజర్స్ హైదరాబాద్, హెచ్‌సీఏ వివాదంలో సీఐడీ చర్యలు



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్మోహనరావుతో పాటు మరొకరినీ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్‌అరెస్ట్ చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్), హెచ్‌సీఏ మధ్య తలెత్తిన వివాదంలో ఈ మేరకు చర్యలు తీసుకుంది.

2

## ఈసీకి కూడా చట్టం వర్తిస్తుంది

ఎన్నికల కమిషన్ రాజ్యాంగాన్ని కాపాడాలి

బిహార్‌లో ఓట్ల రిగ్గింగ్ జరగనివ్వం

బిహార్ బంద్ ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ

2



ఎర్రవల్లి ఫాంహౌస్‌లోనే

## చర్చపెడదాం

కేసీఆర్ తేదీ నిర్ణయించి చెబితే చాలు

తెలంగాణ హక్కులు, జలాలను ఏపీకి తాకట్టు పెట్టారు

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం

నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజెంటేషన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణకు నష్టం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఆరోపించారు. కేంద్రం ముందు నివేదికల ద్వారా వాస్తవ పరిస్థితులను ఉంచామని, వాస్తవాలతో కూడిన నివేదికను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వివరించారని గుర్తు చేశారు. అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చిద్దామని కేసీఆర్‌కు సూచించానని, ప్రతిపక్ష నేతకు అసెంబ్లీకి రావాలని సూచించానని సవాల్ చేయలేదని వివరించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రజెటేషన్‌కు హాజరై మాట్లాడారు. ఇచ్చారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. కృష్ణా జలాలపై కేసీఆర్‌కు ఇబ్బంది లేకుండా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే చర్చ పెడదామని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. తాను కూడా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. కేసీఆర్ తన కంటే చాలా సీనియర్ అని, ఆయన వద్దకు వెళ్లేందుకు తనకెలాంటి భేషజాలు లేవన్నారు. తాను కూడా రావాలని కేసీఆర్ కోరుకుంటే తప్పకుండా వెళ్తానని ప్రకటించారు. ఫామ్‌హౌస్ భేటీకి కేసీఆర్

మిగతా 2లో

## రాజకీయాలకు అగ్నిపరీక్ష

బీఆర్ఎస్‌కు "డూ ఆర్ డై"... కోల్పోతున్న పట్టుకు నిదర్శనమా

కేసీఆర్, లోకేష్ భేటీ.. టీడీపీ మద్దతుపై కొత్త ఊహాగానాలు

హైదరాబాద్, జూలై 9

తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కేవలం ఒక సీటు పోరాటం కాదు, ఇది రాబోయే రాజకీయ సమీకరణాలకు దిక్సూచి. అధికార బీఆర్ఎస్, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్, దూకుడుగా దూసుకుపోతున్న బీజేపీ - మూడు పార్టీలు ఈ ఎన్నికను జీవన్మరణ పోరాటంగా భావిస్తున్నాయి. ఈ ఉపఎన్నికలో గెలిచిన వారికే ప్రజల "మెజారిటీ ఆమోదం" ఉందని రుజువవుతుందని విస్తృత ప్రచారం జరుగుతోంది. అందుకే, జూబ్లీహిల్స్‌లో పాగా వేసేందుకు ప్రతి పార్టీ తమ అమ్ములపొదిలోని వ్యూహాలన్నీ బయటికి తీస్తోంది. బీఆర్ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అత్యంత ప్రతిష్ఠాత్మకం, ఒక విధంగా "డూ ఆర్ డై" పరిస్థితి. ఇది వారికి సిట్టింగ్ సీటు. ఇప్పటికే కంటోన్మెంట్ సిట్టింగ్ సీటును కోల్పోయిన బీఆర్ఎస్, ఇప్పుడు జూబ్లీహిల్స్‌ను కూడా చేజార్చుకుంటే, అది పార్టీ "డెడ్ అయిందని" కాంగ్రెస్ నేతలు ఎగతాళి చేయడానికి పదునైన అస్త్రం అవుతుంది. అందుకే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ ఉపఎన్నికను వ్యక్తిగత ప్రతిష్ఠగా తీసుకున్నారు. పార్టీ



పట్టును తిరిగి నిరూపించుకోవాలంటే, జూబ్లీహిల్స్ విజయం బీఆర్ఎస్‌కు తప్పనిసరి.

**మాగంటి గోపీనాథ్: గత విజయ రహస్యాలు, నేటి సవాళ్లు**

మాగంటి గోపీనాథ్ విజయ పరంపరలో కొన్ని కీలక అంశాలున్నాయి. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీలో ఉన్న ఆయన, 2014లో టీడీపీ తరఫున విజయం సాధించారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి మరో రెండు సార్లు గెలిచారు. అయితే, ఈ గెలుపుల్లో టీడీపీ సానుభూతిపరుల మద్దతు గణనీయంగా


మిగతా 2లో

## నిజాలు దాగవు..

రైతు ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ఎక్కువా?

గోదావరి, కృష్ణా నీళ్లను ఏపీకి దారాదత్తం చేసేందుకు కుట్ర

రేవంత్‌కు హరీశ్‌రావు కౌంటర్..!



మసి పూసి మారేడు కాయ చేస్తే నిజాలు దాగవని.. మేడిగడ్డను పడావు పెట్టి నీళ్లను కిందకు వదిలి రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు అయ్యిందని.. మేడిగడ్డను రిపేర్ చేయాలని ఎన్డీఎస్ఏ చెప్పినా, ఎల్‌అండ్‌టీ రిపేర్ చేయడానికి సిద్ధపడినా ఎందుకు మరమ్మతులు చేయడం లేదన్నారు.

2

నిండుకుండను తలపిస్తున్న

## జలాశయాలు

గోదావరి, ప్రాణహిత నదుల పరవళ్లు

ఎగువన కురుస్తున్న వర్షాలకు

ప్రాజెక్టులకు పోటెత్తుతున్న వరద

2



# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



మునిపల్లి జూలై 9 (మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ):కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రోజుకు 10 గంటల పని చేయాలని తీసుకువచ్చిన జీవో 282ను వెంటనే ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా ఈరోజు మునిపల్లి మండల కేంద్రంలో %జ×ుఖ% ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ గంగాభవాని గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిలిఈ సిఐటియు జిల్లా నాయకులు రమేష్ గౌడ్, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ లను తీసుకువచ్చి , కార్మిక చట్టాలకు రక్షణ లేకుండా చేసిందని .కార్మికులు పెట్టుబడిదారులకు దాసోహంగా ఉండే విధంగా ఈ చట్టాలలో మార్పు చేస్తూ కనీస వేతనాలు అడగకుండా. కార్మికులకు పని భద్రత లేకుండా. యజమానులను ప్రశ్నించడం కోసం యూనియన్లు పెట్టుకునే హక్కు లేకుండా చేసిందని ఆయన విమర్శించారు . ఈ విధానాల వల్ల ఇప్పటికే జమ్మూ కాశ్మీర్లో 420 యూనియన్లను రిజిస్ట్రేషన్ లను అకారణంగా రద్దు చేశారని. కర్ణాటక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వాలు 10 దినాన్ని అమలు చేస్తామని ప్రకటించారని అదే బాటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 282 జీవోను తీసుకొచ్చి 10 గంటల పని దినం అమలు చేయడం కోసం అంతేకాకుండా రాత్రి వేళల్లో మహిళలు డ్యూటీలు చేయాలని ఇలాంటి దుర్మార్గమైన కండిషన్లతో కార్మిక చట్టాలలో మార్పు చేసి పెట్టుబడిదారులకు ఊడిగం చేసే విధంగా ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని ఆయన మండిపడ్డారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్టులను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 282 జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కార్మిక చట్టాలకు రక్షణ కల్పించాలని ఎనిమిది గంటల పని దినం యధాతథంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాబోయే రోజులలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడుతుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల వివిధ సంఘాల నాయకులు. నాగేష్ కుమార్ నర్సింలు ఇమ్మానాలి రవి విట్టల్ గౌడ్. జనార్ధన్ సంగీత. విజయలక్ష్మి సావిత్రి అనిత లలిత. సుకన్య, మంజుల, భారతమ్మ విజయలక్ష్మి సబితా నర్మదా మంజుల భూమిక సునీత నిర్మల లక్ష్మి , ప్రభాకర్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు

# సొంత ఇంటికళ నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



మనప్రజాప్రతినిధి//అక్బర్‌పేట భూంపల్లి : సిద్ధిపేట జిల్లా నిరుపేద కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం కృషి చెస్తుందని. నిరుపేద ప్రజల కొరకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని. నేషనల్ కాంగ్రెస్ వారియర్స్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు గజబింకార్ అశోక్ అన్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అదేశాల మేరకు అక్బర్ పేట భూంపల్లి మండల పరిదిలోని నగరం గ్రామంలో గ్రామానికి చెందిన జీడిపల్లి హాలియా ఇంటీ నిర్మాణం కొరకు ఇందిరమ్మ కమిటీ. మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గు పోశారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రామంలో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకుల అధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి అనంతరం నేషనల్ కాంగ్రెస్ వారియర్స్ జిల్లా అధ్యక్షుడు గజబింకార్ అశోక్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరిట నిరుపేదలకు ఇండ్లను ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలు ఇండ్లు నిర్మించుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇండ్లు నిర్మించుకోవాలని మంచి ఉద్దేశ్యంతోనె ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి, నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ప్రజాప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలకపల్లి రాములు, జిడిపల్లి రమేష్, రాజు, గ్రామ పంచాయతీ సేక్రటరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఎక్కడా ఉండకూడదు



మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ: జనగామనియోజకవర్గం,కొమురవెల్లి మండలంలోని మర్రి ముస్త్యాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు జనగామ డిసిసి అధ్యక్షులు శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి ఆదేశాల మేరకు భూమి పూజ చేసిన కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీమహాదేవుని శ్రీనివాస్.ఈ సందర్భంగా దేవుని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ గత పాలకులు పేదల ఇంటి కలను నిర్లక్ష్యం చేసినప్పటికీ, ప్రజల ఆకాంక్షలను గుర్తించి, ఈ రోజు మా ప్రజా ప్రభుత్వం ఆ కలను సాకారం చేస్తోంది అని పేర్కొన్నారు.రాష్ట్రంలోని కోటి పది లక్షల కుటుంబాలలో తొం బై మూడు లక్షల కుటుంబాలకు సంక్షేమ పథకాలను అ ం ది ం చ౯ గ౯ ల గ౯ డ౯ ం మాకుగర్వకారణం. ఇందిరమ్మ ఇళ్ల కోసం కేవలం మొదటి ఏడాదిలోనే ఇరవై రెండు వేల ఐదు వంద ల కోట్లు ఖర్చు చేయడం దేశంలోనే ఓ రికార్డు. ప్రతి పేద కుటుంబానికి ఇంటి కల నెరవేర్చేలా మొదటి దశలోనే నాలుగు లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం అని అన్నారు. పేద కుటుంబానికి రేషన్ బియ్యం,ఐదు వందల కె గ్యాస్, ఉచిత విద్యుత్, పెన్షన్లు, ఉపాధి హామీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు%ొా% ఇలా అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజల అవసరాలే ప్రభుత్వ విధానాలుగా మారుతున్నాయి. ఒక మనసున్న ప్రభుత్వం ఎలా ఉండాలో మా ప్రభుత్వం స్పష్టంగా చాటి చూపుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సార్ల లింగం, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుపుల రాజు, కిరణ్, మండల కార్యదర్శి పంజాల మల్లేశం, సోషల్ మీడియా చింతల రమేష్ రాజ్,మర్రి ముస్త్యాల గ్రామ అధ్యక్షులు తురాయి నవీన్ గౌడ్, పుల్లం బిక్షపతి గౌడ్, మండల ఆర్గనైజర్ సెక్రెటరీ జింగాని రవి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ కృష్ణారెడ్డి,మర్రిముస్త్యాల

# ఎమ్మెల్యే మాణిక్ రావు జన్మదిన వేడుకలు





మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే కొనేంటి మాణిక్ రావు గారి జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. సామాన్య ప్రజల గుర్తింపు పొందిన కొనింటి మాణిక్ రావు గారు ఆయురారోగ్యాలతో తులతూగాలని శ్రీ కేతకి సంగమేశ్వర సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో చెట్లమొక్కలు నాటి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఝురాసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం, రాచయ్య స్వామి, సంగమేశ్వర్ పాటిల్, నర్సిములు, శంకరయ్య,బస్వరాజ్ పాటిల్, శివశంకర్ పాటిల్, నర్సింహా గౌడ్, దేవపుత్ర,మాణిక్, నాగన్న మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నూతన సిఐ ని కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి : ఖమ్మం జిల్లా,సత్తుపల్లి నూతన సిఐ తుమ్మలపల్లి శ్రీహరి ని మన ప్రెస్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కరించి స్వా గ౯ త౯ బి. న ం ద౯ న ల ం తెలియజేశారు. యూనియన్ అధ్యక్షులు గద్దల సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మన ప్రెస్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి యూనియన్ ముఖ్య కార్యదర్శి ఇడుపులపాటి నరేష్ కుమార్, ఉపాధ్యక్షులు జిల్లేపల్లి విష్ణు మూర్తి , కార్యదర్శులు అజ్మీరా సునీత, రోషిని ఖాన్, కంటే శేఖర్, యాదాల శ్రీనివాసరావు, అంబోజు నరసింహారావు, ఆరెంపుల హరి తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ




సదాశివపేట్ జూలై 9 (మనప్రజా ప్రతినిధి):సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్ ముఖ్యఅతిథిగా శ్రీ తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ సర్టిఫికెట్లను నిరుపేదలకు అందజేస్తూ పేద ప్రజల సొంత ఇంటి ఇందిరమ్మ ఇండ్ల కలను నెరవేర్చడం తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ప్రజానీకానికి ఎంతో ఆనందదాయకంగా ఉందని



తెలియజేశారు అదేవిధంగా మాయ మాటలు చెప్పి కుండలు పెట్టి బిందెలు మాయం చేసే బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చడంలో వెనుకడుగు వేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులకు అడ్డుపడే ఘనత చింతా ప్రభాకర్ దేనని కొనియాడారు. ఇక ముందు ముందు జరగబోయే ఎన్నికల్లో మొసలి కన్నీరు కార్చే ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఆ పేరుపేరునా కొనియాడారు. ఇట్టి తరుణంలో ముందు ముందు జరగబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించాలని తెలియజేశారు.

# సదాశివపేట ప్రాంతంలో సమ్మె విజయవంతం




సదాశివపేట జూలై 9(మనప్రజాప్రతినిధి): సిఐటియు ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలో భారీ ర్యాలీ కార్మిక హక్కుల కోసం వారి సౌకర్యాల కోసం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని. ప్రైవేటీకరణ విధానాలను ఆపాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి జయరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో సదాశివపేట పట్టణంలో కార్మికులు స్వచ్ఛందంగా పని బంధు పెట్టి సమ్మెలో పాల్గొన్నారు. ఎంఆర్ఎఫ్ పరిశ్రమ ముందు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సదాశివపేట పట్టణంలో సిఐటియు ఆఫీస్ నుండి బస్టాండ్ సుభాష్ రోడ్డు సాక్షి రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద రాస్తారోకో చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మతోన్మాద చర్యలను ప్రోత్సహిస్తూ కార్మికులను ఐక్యం కానేయకుండా చేస్తూ వారి హక్కులను కాలరాస్తుంది అన్నారు కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్చి పెట్టుబరదాలకు అనుకూలంగా తయారు చేస్తుంది అన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది అన్నారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ సరళీకరణ విధానాలను అవలంబించి దేశ సంపద మొత్తం గుత్త పెట్టుబడుదారులకు బడా కార్పొరేషన్ సంస్థలకు అప్పన్నంగా అప్పజెప్పితుంది అన్నారు. సంపద సృష్టించే కార్మికులు వారి హక్కులు మొత్తం కాలరాస్తుంది అన్నారు. స్కీం వర్కర్లైన అంగన్వాడి ఆశ వివో ఏ వారికి పని భారం ఎక్కువై ఇబ్బందులు పడుతున్నారు పనికి తగ్గ ప్రతిఫలం లేదన్నారు వారిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికుల %ఎబ% కనీస వేతనాలు పెంచాలి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా శ్రమజీవుల తరపున కార్మికుల తరపున ఆలోచించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమ్మె కేంద్ర ప్రభుత్వానికి ఒక చెంప పెట్టు లాంటిదని అని అన్నారు ఈ నిరసన ర్యాలీలో అంగన్వాడి ,ఆశ గ్రామపంచాయతీ ,మున్సిపల్, ఐకెపి వివోఏ ,పరిశ్రమ ,బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్. పే నార్ పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు రాములు మనోహర్ మల్లేశం శ్రీనివాస్. రుక్కమ్మ మొగులమ్మ ,సంగీత, మంజుల తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఏబీవీపీ 77వ దినోత్సవ వేడుకలు





మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ కేంద్రంలో స్థానిక పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేర్యాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం మరియు 77వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏబీవీపీ జెండా ఆవిష్కరించడం జరిగింది. చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్, మాట్లాడుతూ భారతదేశంలో మోడీ ప్రభుత్వం విద్యార్థులకు ఎంతో చేయుత నిస్తుందని ఉచిత విద్య, వసతి, భోజన సౌకర్యాలు, సమకూరుస్తుందన్నారు విదేశాల్లో వెళ్లి చదువుకోవడానికి అవసరమైన నిధులు సమకూరుస్తుందని. విద్యార్థులకు వర్కింగ్ స్కిల్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి వారిలోని నైపుణ్యాన్ని మెరుగుపరిచి వారికి ఉద్యోగ అవకాశాలను అందించడంలో తోడ్పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ,ప్రస్తుత మరియు పూర్వ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం ఎస్సై సిరిసిల్ల అశోక్

మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 09 జులై :ఇల్లంతకుంట మండలం లోని రహీంఖాన్ పేట గ్రామంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులకు గడ్డమీది శ్రీనివాస్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరిసిల్ల అశోక్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడాలతో మానసిక ఉల్లాసం తో పాటు మంచి భవిష్యత్ ఉంటుంది అని అన్నారు. క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసినటువంటి గడ్డమీద శ్రీనివాస్ కు ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్,వైస్ ప్రిన్సిపాల్ రాజు, పీటీ శ్రీనివాస్ ఉపాధ్యాయులు, యువకులు,గుండా పర్శరాం, బొల్లం రవి,నాగుల సాయి ప్రసాద్,గుడిసె శేఖర్,జెట్టి అజయ్,గుడిసె అభి,పల్లె వంశీ తదితరులు పాల్గొన్నారు.



# సూరారం గ్రామంలో వన మహోత్సవంలో కార్యక్రమం

సదాశివపేట జూలై 9 (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక) :-- బుధవారం రోజున సూరారం గ్రామంలో వన మహోత్సవం పచ్చదనాన్ని చెట్లు నాటడం పచ్చదనం ఉంటేనే వాతావరణం సమతుల్యం సాధ్యమవుతుంది పెరుగుతున్న జనాభా పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో అడవులలో తరిగిపోతున్నాయి దీనివల్ల వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి వర్షపాతం తగ్గుతున్నది వాతావరణ సమతుల్యం దెబ్బతింటున్నది మానవ జీవితమే అల్లకల్లోలం అవుతున్నది ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది వన మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మొగ్ధం పటేల్.స్వప్న టి ఏ. గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష .ఫీల్డ్ అసిస్టెంట్ రాజు.మరియు గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు



# మల్లన్న స్వామి దేవాలయంలో వన మహోత్సవ కార్యక్రమం

వ ు న ప్ర జా ప్ర తి ని ది, దినవత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం : జనగామ నియోజకవర్గం కొమురవెల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నందు వనమహోత్సవ కార్యక్రమం జరిగినది బుధవారం రోజున శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం వద్ద రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం దేవాలయానికి చెందిన స్థలంలో రాజీవ్ రహదారి కమాన్ ప్రక్కన ఉద్యానవనం ఏర్పాటు చేయడమైనది స్థానిక తహసిల్దారు దివ్య,ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్ అన్నపూర్ణ, ఆధ్వర్యంలో ఐదు వందల మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో వర్మ,ఆలయ ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు,సురేందర్ రెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్,ఎలక్ట్రికల్ ఏఈ భాస్కరరావు,ధర్మకర్తల మండలి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్, అంజిరెడ్డి,మోహన్ రెడ్డి, ఆలయ స్థానాచార్యులు పి.మల్లయ్య,హనుమాన్ దేవాలయం పూజారి మధుసూదన్ శర్మ,వేద పండితులు,ఒగ్గు పూజల సంఘం అధ్యక్షులు బొద్దుల కనకయ్య, ఆర్ ఐ శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, అర్చకులు,ఒగ్గు పూజారులు,సపాయి కార్మికులు,పాల్గొన్నారు.





# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం,చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీయడం జరిగిందన్నారు.ఆ ర్యాలీ నీ ఉద్దేశించి పద్మ మాట్లాడుతూ,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ,రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించి వాటిని అంగన్వాడీ కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం ఇరవై ఆరు వేలు ఇవ్వాలని అన్నారు, అంగన్వాడీ ప్రైవేటీకరణ చేయవద్దని ఆమె డిమాండ్ చేశారు లేనిచో జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ను ఏకం చేసి హక్కులు సాధించుకునే వరకు పోరాటాలు ఉద్యమాలు చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో చేర్యాల ప్రాజెక్టు కార్యదర్శి ఎ విరమనీ ,సరోజినీ, స్వరూప, జ్యోతి, ప్రేమలత, మల్లీశ్వరి, కనక లక్ష్మి, లలిత, బాలమణి, జ్యోతి ,తదితరులు పాల్గొన్నాం






# బిఎల్ఓలు, శిక్షణ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట, జూలై 09 : చేగుంట పట్టణ కేంద్రం లోని రైతు వేదికలో, చేగుంట తహసిల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బిఎల్ వోలకు, ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ బిఎల్ఓలు, తమకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలని, ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, దేశవ్యాప్తంగా బిఎల్వోలకు, శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ముఖ్యంగా గ్రామాల్లో ఎవరైనా ఊరు విడిచి వెళ్ళిపోతే, వారి పేరును తొలగించాలని సూచించారు. ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి పేర్లను సైతం తొలగించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, నార్సింగి తాసిల్దార్ కరీముల్లా , మసాయి పెట్ తాసిల్దార్ వసంత, ఉమశంకర్, మధుసూదన్, శ్రీనివాస్, వెంకటేశ్వర్, ఎలక్షన్స్ సూపర్వైజర్లు, రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





# విజయవంతమైన సార్వత్రిక సమ్మె

నేరేడుచర్ల//మనప్రజా ప్రతినిధి: దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో విజయవంతం అయ్యిందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కాంగ్రెస్ పార్టీ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి




వాసా పల్లయ్య లు అన్నారు నేరేడుచర్ల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రధాన కూడలిలో జరిగిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న వారు మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పునః పరిశీలన చేయాలని స్వాతంత్ర్యం కంటే ముందు నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక వాటిని రద్దు చేయడం అత్యంత హేయమైన చర్య అని, దేశంలో అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు అనే విధానానికి స్వస్తిపలికి అందరికీ పర్మినెంట్ చేయాలని కనీస వేతన చట్టం కింద ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేసే వారికి 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి వైఖరిని దేశ ప్రజలంతా అర్థం చేసుకొని సరైన సమయంలో సరైన గుణపాఠం నేర్పాలని ఈరోజు దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది ప్రజలు సమ్మెలో భాగస్వాములు కావడం చూస్తుంటే కేంద్ర ప్రభుత్వ విధానాల పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవాలని వారు కోరారు సిఐటియు మండల అధ్యక్షుడు నీలా రామ్మూర్తి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశం తాళ్ల సురేష్ రెడ్డి మండల సిపిఐ కార్యదర్శి సిరికొండ శ్రీను మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ వాసా కరుణాకర్ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మీ కొమ్రరాజు వెంకట్ పి ఓ డబ్ల్యు నాయకురాలు పావని చందమళ్ళ వెంకన్న కోదాటి సైదులు రావుల సత్యం శీలం రాంబాబు చందమల్ల నవీన్ యడవెల్లి నరేష్, అంబటి బిక్షం కట్టా రామారావు పాండు నాయక్ పాల్గొన్నారు

# బాలల హక్కుల పరిరక్షణ అవగాహన కార్యక్రమం

మనప్రజాప్రతినిధి//తనకల్లు :తనకల్లు సిజి ప్రాజెక్టు గురుకుల పాఠశాల నందు బాలల హక్కుల పరిరక్షణ– అవగాహన కార్యక్రమం తనకల్లు ప్రజా ప్రతినిధి న్యూస్ 9/7/2025






తనకల్లు మండలం సి జి ప్రాజెక్ట్ గురుకుల పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ మిషన్ వాత్సాల్య పథకం బాలల హక్కు పరివేక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించిన అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీదేవమ్మ, సత్య సాయి జిల్లా నుంచి వచ్చిన ఓ ఆర్ డబ్ల్యూ మేఘన, ఫాతిమా బి ఈ సందర్భంగా పిల్లలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేరీ మార్గరెట్ సూపర్వైజర్ లక్ష్మీదేవి హాస్పిటల్ డెవలప్మెంట్ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం సత్యసాయి జిల్లా మేఘన, ఫాతిమాభి ఉపాధ్యాయులు భార్గవి, శివన్న, శారద,పారేస్ నాయక్, కొండప్ప తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్

మనప్రజాప్రతినిధి/ రాజన్నజిల్లా జూలై ,09 :వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బందిలో అప్రమత్తత పెంచేందుకు అధికారులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే ఎలా స్పందించాలి, రోగులను ఎలా సురక్షితంగా



తరలించాలి, ఎమర్జెన్సీ సిగ్నల్స్‌ను ఎలా వినియోగించాలి వంటి అంశాలపై ప్రాక్టికల్ డెమో ఇచ్చారు ఈ కార్యక్రమంలో వేములవాడ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ పి పెంచలయ్య వైద్యులు మరియు సిబ్బంది మరియు ఫైర్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

మనప్రజాప్రతినిధి//తనకల్లు :ప్రజా అసంఘటిత కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ ఆపాలి లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

తనకల్లుప్రజా వారధి న్యూస్ 9/7/2025 కార్మికుల సమస్యల కోసం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సిపిఐ సిపిఎం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని



ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుండి భారీ ర్యాలీ చేపట్టి ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ కార్యాలయాలను మూసివేయించి జాతీయ రహదారిపై మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని కార్మికులకు అందరికీ 25 వేల కనీస వేతనం ఇవ్వడంతో పాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతం ఇవ్వాలన్నారు ముఖ్యంగా కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. విద్యుత్తు రవాణా బ్యాంకులు ఇన్సూరెన్స్ తో పాటు స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను ఆపాలన్నారు 1992 సుప్రీంకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకొని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని అంగన్వాడి,ఆశ,మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు, వివో ఏ, ఎస్ ఎస్ ఏ,ఉపాధి హామీలో పని చేసే వారు ఆ కోవలేకే వస్తారన్నారు. కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి ఆ నిధులు దారి మళ్లించకుండా కార్మికుల కోసమే ఉపయోగించాలన్నారు. హమాలీ రవాణా కార్మికులకు కొత్తగా సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అలుపెరుగని పోరాటాలు చేసి కార్మిక హక్కుల తో పాటు దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప రైతు సంఘం చౌడప్ప యాదవ్ సిపిఎం నాయకులు వివి రమణ సిపిఎం మండల కన్వీనర్ శివన్న వేమన్న రవి సుగుణమ్మ శ్రీనివాసులు అంగన్వాడి ఆశ కార్యకర్తలతో పాటు కార్మికులు కర్షకులు ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం

మనప్రజాప్రతినిధి//చేగుంట జులై 09 :మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నోముల శ్రీకాంత్, ఈరోజు సాపరవి ని నియామక పత్రం అందజేశారు, సందర్భంగా రవి మాట్లాడుతూ బీసీ సంక్షేమానికి, బీసీల ఐక్యతకు, వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్, కు బీసీ లందరికీ అందుబాటులో ఉండి ఎల్లవేళలా సేవ చేసుకుంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో బెండ రమేష్,మహిళా ఉపాధ్యక్షురాలు స్వరూప, అనిల్ కుమార్, మోహన్ చారి బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి



మనప్రజాప్రతినిధి//చేగుంట జూలై 9:కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను, వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రోజుకు 10 గంటల పని చేయాలని తీసుకువచ్చిన జీవో 282ను వెంటనే ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా చేగుంట మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి ఎంపీవో ప్రశాంత్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సిఐటియు జిల్లా నాయకురాలు బాలమణి, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ లను తీసుకువచ్చి , కార్మిక చట్టాలకు, రక్షణ లేకుండా చేసిందని .కార్మికులు పెట్టుబడిదారులకు, దాసోహంగా, ఉండే విధంగా ఈ చట్టాలలో మార్పు చేస్తూ కనీస వేతనాలు అడగకుండా,. కార్మికులకు,పని భద్రత లేకుండా,యజమానులను ప్రశ్నించడం కోసం యూనియన్లు,పెట్టుకునే హక్కు లేకుండా చేసిందని ఆమె విమర్శించారు, రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 282 జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని కార్మిక చట్టాలకు రక్షణ కల్పించాలని, ఎనిమిది గంటల పని దినం యధాతథంగా కొనసాగించాలని,ఆమె డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో మండల వివిధ సంఘాల నాయకులు. తదితరులు పాల్గొన్నారు

# గురుభ్యోనమః




మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా: జహీరాబాద్ నియోజకవర్గలోనీ బర్దిపూర్ గ్రామంలో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం నందు గురుపుజోత్సవ కార్యక్రమం లో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ వైరాగ్య శిఖామణి అవధుత్ గిరి మహారాజ్ గారీ ఆశీస్సులు పొందాలని అవధూత గిరి ట్రస్ట్ సభ్యులు పత్రిక పరంగా ప్రజలకు తెలిపారు. ఆశడమాసంలో వచ్చే గురుపుజోత్సవ కార్యక్రమానికి ఎంతో విశిష్టత ఉందని కాబట్టి గురుపుజోత్సవం సందర్భంగా గురువు రాతోత్సవకార్యక్రమం నందు పాల్గొని గురు కృప కి పాత్రులు కాగలరని శ్రీ సిద్దేశ్వరా మహారాజ్ తెలిపారు

# సిరిసినగండ్ల గ్రామానికి అంబులెన్స్ అందజేత





**-10 లక్షల వాహనాన్ని వైద్య పరంగా అత్యవసర సేవలకు అందజేత**
**-సేవ చేసే గుణం ప్రతి ఒక్కరిలో ఉండాలి: సోమిరెడ్డి,జనార్ధన్ రెడ్డి**

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :సిరిసినగండ్ల గ్రామానికి చెందిన సోమిరెడ్డి, జనార్దన్ రెడ్డి అత్యవసర సమయానికి అవసరమయ్యే అంబులెన్స్ ను ఎంతో కొంత సహకారం అందిస్తూ సేవ చేయాలనే ఆలోచన మేరకు పుట్టిన ఊరుకు 10 లక్షల అంబులెన్స్ వాహనాన్ని వైద్య పరంగా అత్యవసర సేవలకు అందించే విధంగా గ్రామ పంచాయతీకి అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్, కొండపాక మండల తాసిల్దార్ శ్యామ్ పాల్గొని మాట్లాడుతూ... సొంత ఊరికి సహకారం అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించిన సోమిరెడ్డి, జనార్ధన్ రెడ్డికి మీ సేవలు అభినందనీయమన్నారు. 10 లక్షల విలువగల అంబులెన్స్ వాహనాన్ని గ్రామపంచాయతీకి ఉపయోగపడేలా అందించడం గొప్ప విషయం అన్నారు. సేవ చేసే గుణం ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. గ్రామంలో ఎవరికి అవసరం వచ్చినా అంబులెన్స్ వినియోగించుకోవాలని సోమిరెడ్డి, జనార్ధన్ రెడ్డి కోరారు. పుట్టిన ఊరుకు సహాయం అందజేసినందుకు గర్వంగా ఉందన్నారు. అంబులెన్స్ నిర్వహిన సైతం నేనే భరించుకుంటా అన్నారు.ఈ కార్యక్రమంలో కొండపాక పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ శ్రీధర్, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, సోమిరెడ్డి, గణపతి రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ తో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ పంటలు రైతులకు లాభమేనంట




మనప్రజాప్రతినిధి//జహీరాబాద్: జహీరాబాద్ నియోజకవర్గంలో గల గోవింద్ పూర్ గ్రామంలో రైతు నాగశెట్టి రాథోడ్ గారి పొలంలో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగా పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రావిణ్య గారు పాల్గొని, పంట మార్పిడిలో భాగంగా ఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేయాలని ఈ పంట సాగుకు



90% రాయితీతో మొక్కలను మరియు డ్రిప్ పరికరాలను ప్రభుత్వం వారు అందిస్తున్నారు, మొదటి నాలుగు సంవత్సరాల వరకు పంట నిర్వహణకు గాను అంతర పంటల ప్రోత్సాహం కొరకు ఎకరానికి 42 రాయితీ అందించనున్నారని కలెక్టర్ గారు తెలిపారు.ఈ సంవత్సరం సంగారెడ్డి జిల్లాకు ఆయిల్పామ్ విస్తరణకు 375 ఎకరాల లక్ష్యం ప్రభుత్వ నిర్దేశించడం జరిగింది. ఈ జూన్ మాసంలో సుమారు 200 ఎకరాలలో పామాయిల్ మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి పి సోమేశ్వరరావు గారు, ఉద్యాన అధికారి పండరి, గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు మరియు డ్రిప్ కంపెనీల ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు

# కొత్తకోట పి. ఏ. సి. ఎస్. డైరెక్ట్ గా పైడి



శ్రఆమదాలవలస//ప్రజాప్రతినిధి:సరుబుజ్జిలి మండల జనసేన అధ్యక్షులు పైడి మురళి మోహన్ కు పిన్న వయస్సులోనే అరుదైన గౌరవం లభించింది. కొత్తకోట – ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ గా మురళి మోహన్ నియమితులయ్యారు. కష్టపడి పనిచేసేవారికి కూటమి ప్రభుత్వంలో గుర్తింపు లభిస్తుంది అన్నది వస్తావ సత్యం, అందుకు నిదర్శనం పైడి మురళి మోహన్ పి. ఏ. సి. ఎస్. డైరెక్ట్ గా ఎంపిక. అనితకాలంలోనే జనసేన మండల అధ్యక్షులు గా బాధ్యతులు తీసుకోని రాత్రి – పగలు తేడాలు లేకుండా కష్టపడి, కూటమి ప్రభుత్వంలో కూనా రవికుమార్ గెలుపులో కీలక భగశ్యాములయ్యారు. తమ రాష్ట్ర నాయుకులు కోనెదల పవన్ కళ్యాణ్ ఆశయాల సాధన కోసం నియోజకవర్గం ఇంచార్జ్ పెడడా రోమ్మోహన్ ఆదేశాలను తుచా తప్పకుండా పాటిస్తూ ప్రజల మన్నన పొందారు. ఇది మురళి మోహన్ కు దక్కవలిసిన గౌరవమే అని పార్టీ సభ్యులు, కార్యకర్తలు శు భాకాంక్షలు తెలియపరిచారు. మురళి మాట్లాడుతూ నాకూ ఈ పదవి మరింత బాధ్యత పెంచుతుందని, రైతు అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. నాకూ అవకాశం కల్పించిన కూటమి నాయుకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని అన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఎస్సై కి శాలువతో సత్కారం




మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల మండల కేంద్రంలో బిజెపి చేర్యాల మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్,ఆధ్వర్యంలో చేర్యాల పోలీస్ స్టేషన్ కి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వేముల నవీన్ కి స్వాగతం పలుకుతూ శాలువతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్,సీనియర్ నాయకులు పోతుగంటి రామదాస్,ముచ్చంతుల సిద్ధారెడ్డి, కాశెట్టి పాండు, మన్నె సత్య వర్ధన్, ఉప్పల నాగరాజు, అయితరాజు,ఉదయ ప్రకాష్,మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు,నాయకులు, మడికొండ శ్రీనివాసరావు, మూసిని బాబు,మాచర్ల ప్రవీణ్ గౌడ్,పోలోజు రవి చారి,తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరి



**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**-అదనంగా సి.ఎస్.సి సెంటర్ల ఏర్పాటు**
**నోటిఫికేషన్ జారీ చేయాలి**

మనప్రజాప్రతినిధి/ రాజన్నజిల్లా జూలై ,09:ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సంతృప్త పద్దతిలో పౌరులందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే ప్రసవాల వివరాలు ఈ బర్త్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు.ప్రతి 10 వేల జనాభాకు ఒక సి.ఎస్.సి సెంటర్ ఏర్పాటు చేయాలని, 7 రోజుల సమయంలో అదనంగా మరో 36 సి.ఎస్.సి సెంటర్ల ఏర్పాటు నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్రస్తుతం ఉన్న కొన్ని సెంటర్లు మార్చాలని అన్నారు. జిల్లాలో 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల 27 వేల పైగా ఉన్న జనాభా కు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ , కాలేజీలలో ప్రత్యేక అవగాహన క్యాంపులను ప్రతి 6 నెలలకు ఒకసారి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు పిల్లలకు ఆధార్ కార్డు అందేలా చూడాలని అన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు.జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్ ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు.జిల్లాలోని వివిధ అనాథ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో యూ.ఐ.డి.ఏ.ఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్ర,జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం,జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రజిత, ఈ.డి.ఎం. శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# గంజాయి సరఫరా చేస్తే కఠిన చర్యలు




**-మండల ప్రజలకు పలు సూచనలు**
**-ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల. అశోక్**

మనప్రజాప్రతినిధి/ రాజన్నజిల్లా జూలై ,09:....చాలామంది యువకులు గంజాయి కి అలవాటు పడి వారి చదువును వదిలి వారి బంగారు భవిష్యత్తు ను పాడు చేసుకోవడం జరుగుతుంది అని ముఖ్యంగా ఇల్లంతకుంట మండలములోని పలు గ్రామాల్లో మరియు మండల కేంద్రంలో గంజాయి సరఫరా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని.అలాగే వర్షాలు గత కొన్ని రోజులుగా కురవడం వల్ల వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించడం మంచిదని వర్షపు నీరు గుంతల్లో ఉండడం వలన గుంతలు ఏర్పడక పడి పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతుంది కాబట్టి తప్పకుండా హెల్మెట్ ధరించడం మంచిదని అలాగే తల్లి దండ్రులు తమ పిల్లలకు సెల్ ఫోన్ లు ఇవ్వకుండా చూసుకోవాలని కొంతమంది 10వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఫోన్లో ఆన్లైన్ యాప్ లు డౌన్లోడ్ చేసి బెట్టింగ్ లకు పాల్పడుతున్నారు అని అందుకే తల్లి దండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించి వారినీ చదువుకునే విధంగా చూసుకోవాలని . ద్విచక్ర వాహనము లు ముక్యంగా చిన్న పిల్లలకు మైనర్లకు ఇవ్వరాదని తప్పకుండా ఎవరైనా కూడా లైసెన్స్, ఇన్సూరెన్తో పాటు హెల్మెట్ ధరించి ఉండాలని .ఒకవేళ ప్రమాదం జరిగితే ఇవి అన్ని ఉన్న కూడా లైసెన్స్ లేకుంటే ఇన్సూరెన్ వర్తించదని కాబట్టి వాహనదారులు ఇవి అన్ని కలిగి ఉండాలని ప్రతి రోజు కూడా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని ...అలాగే ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం రెవెన్యూ శాఖ ద్వారా ఇసుక సరఫరా చేస్తుంది కాని కొంతమంది ట్రాక్టర్ల యాజమానులు వాటిని పక్కదారి పట్టించడం జరుగుతుంది అని మా దృష్టి కి రావడం జరిగింది అని ఎవరైనా పట్టుబడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు

# జాతర కరపత్రాన్ని నీలంమధు ముదిరాజ్ కు అందించిన ఆలయ కమిటీ సభ్యులు



సదాశివపేట జులై 9 (మన ప్రజాప్రతినిధితెలుగు దినపత్రిక) :పటాన్చెరు మండలం, చిట్కూల్ గ్రామంలో ని తన నివాసంలో నీలం మధు ముదిరాజ్ ను శ్రీ మహంకాళి ఆలయ కమిటీ, చాపలకేరి, సదా శివపేట వారు కలిసి శ్రీమహంకాళి బోనాల జాతర కరపత్రాన్ని అందించి వారిని ఆహ్వానించడం జరిగింది. ఇట్టి సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ తేది 13-07-2025 ఆదివారము రోజున మహంకాళి బోనాల జాతర మహొత్సవానికి ముఖ్య అతిథిగా నీలం మధు ముదిరాజ్ (మెదక్ ఎంపీ కంటెస్టెడ్ క్యాండిడేట్) గారిని ఆహ్వానించడం జరిగిందని వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నల్ల సుధాకర్, ఉపాధ్యక్షులు చాపల హన్మంతు, సెక్రటరీ నల్ల శంకర్, కార్యవర్గ సభ్యులు జనార్ధన్, ఆర్. కే ప్రవీణ్, మహేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# జాతర కరపత్రాన్ని ఆవిష్కరించిన పులిమామిడి రాజు



సదాశివపేట జులై 9(మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ): సదాశివపేట పట్టణంలోని చాపలకేరి యందు స్వయంభుగా వెలసిన శ్రీ మహంకాళి మాత 29వ వార్షికోత్సవము మరియు బోనాల జాతర కరపత్రికను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన చేతుల మీదుగా ఆవిష్కరించి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ శ్రీ మహంకాళి మాత ఆలయానికి సంబంధించినటువంటి అన్ని కార్యక్రమాలను చక్కగా నిర్వహించాలని, బోనాలను సూచించిన సమయానికి ఏర్పాటు చేయాలని, బోనాలను మోసేటటువంటి మహిళలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, అమ్మవారిని సంతోషపరిచేలా కళాకారుల నృత్య ప్రదర్శనలు, జోగిణి బృందం వారిచే బోనాలకార్యక్రమం, పోతురాజుల విన్యాసాలు, ఒగ్గు డప్పు కళాకారులను ఏర్పాటు చేయాలని, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అంగరంగ వైభవంగా శ్రీ మహంకాళి బోనాల జాతర కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ కమిటీ వారికి సూచించడం జరిగింది. తేది 13-07 2025 ఆదివారము రోజున అమ్మవారికి తెల్లవారు జామున మేలుకొలుపు, ప్రతేక అభిషేకము, అలంకరణ నిర్వహించబడును. తదుపరి శ్రీ మహంకాళి మందిరం నుండి దుర్గాభవాని మందిరం వరకు బోనాల ఊరేగింపు కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించబడుతుందని పులిమామిడి రాజు పత్రిక ముఖంగా తెలియపరిచారు. బోనాల అనంతరం భక్తులందరికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు మరియు అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అదేవిధంగా తేది15-07-2025 గురువారము రోజున శ్రీ మహంకాళి మాతా 29 వ వార్షికోత్సవము ఘనంగా నిర్వహిస్తారని ఇట్టి సందర్భంగా వారు తెలియపరిచారు. ఇట్టి దైవ కార్యక్రమానికి పట్టణ పుర ప్రముఖులు, సేవకులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పులిమామిడి రాజు పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నల్ల సుధాకర్, చాపల హనుమంతు, నల్ల శంకర్, జనార్ధన్, వైద్యం మల్లేశం, బంటు మహేష్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# రైతు బజార్ ను వినియోగించుకోవాలి



**-జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం**
**-కలెక్టర్ ఆదేశాలతో కూరగాయల వ్యాపారులకు షెడ్ల నిర్మాణం**

మ న ప్ర జా ప్ర తి ని ధి / రాజన్నజిల్లా జూలై ,09:సిరిసిల్ల పట్టణంలోని బతుకమ్మ ఘాట్ రైతు బజార్ ను కూరగాయలు, మాంసం, చేపల విక్రయదారులు వినియోగించు కోవాలని బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూరగాయల వ్యాపారులను బతుకమ్మ ఘాట్ రైతు బజార్ లోకి తరలించేందుకు అవసరమైన షెడ్ల నిర్మాణం చేస్తున్నామని, అదేవిధంగా ఈ రైతు బజార్ లోకి మటన్ షాపులు, మాంసం షాప్ లు, చేపల విక్రయం షాపులు సైతం తరలించాలని, ఎవరు కూడా రోడ్డు పక్కన అమ్మకూడదని అన్నారు. బతుకమ్మ ఘాట్ రైతు బజార్ ను జిల్లాలోని వినియోగదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి వాడుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఈ ప్రకటనలో పేర్కొన్నారు

# దేవుడా వర్షం కురిపించు..



తనకల్లు//ప్రజాప్రతినిధి న్యూస్ :కొన్ని రోజులుగా సత్య సాయి జిల్లా రైతుల ప్రార్థన ఇదే. కోటి ఆశలతో ఖరీఫ్ సీజన్ పంటలు సాగు చేయగా వరుణదేవుడు మొహం చా టేశాడు. గత నెలలో పడ్డ తొలకరి చినుకులతో రైతులు పత్తి, మొక్కజొన్న, కంది వేరుశనగ తదితర పంటలు సాగు చేశారు. కానీ, ఆ తర్వాత వర్షాలు కరువయ్యాయి. ఆకాశంలో మబ్బులు ఊరిస్తున్న వాన పడకపోవడంతో పొలాలలో మొలకెత్తిన విత్తనాలు ఎండిపోతున్నాయి. తనకల్లు మండలం పరిధిలోని కొన్ని గ్రామాలలో వేరుశెనగ విత్తనాలను అమ్ముకోగా మరికొందరు వాన కోసం ఎదురు చూస్తున్నట్లు గ్రామీణ ప్రాంత ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. రోజు రోజుకు బోర్ లలోను నీళ్లుతగ్గిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బాల గంగమ్మ అమ్మవారి సేవలో పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని....

ప్రజాప్రతినిధి//తిరుపతి జిలా: తిరుపతిరూరల్ మండలం ఉమ్మడిమంగళం పంచాయతీ పరిధిలోని నారా చంద్రబాబునాయుడు కాలనీలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి కర్పూర హారతులు పట్టి స్వాగతం పలికిన కాలని మహిళలు. బాలగంగమ్మ





అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాలు స్వీకరించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను మరియు తిరుపతి రూరల్ మండలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువత పాల్గొన్నారు.

# వామ పక్షాల ఆధ్వర్యంలో సత్తుపల్లి లో భారత్ బంద్

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జులై 09 :కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు గంటా శ్రీనివాసరావు సిపిఎం డివిజన్ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు దండు




ఆదినారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పోట్రురామారావు డిమాండ్ చేశారు. జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను నిర్వహించాలని కార్మిక సంఘాలు, అసోసియేషన్లు ఫెడరేషన్లు, బ్యాంకు ఉద్యోగుల సంఘాలు,ఎస్కెయం పిలుపులో భాగంగా, బుధవారం సత్తుపల్లి పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి కార్మిక ప్రదర్శన, మానవహారంనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సభకు, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కోశాధికారి ఏ శరత్, ఏఐటీయూసీ నాయకులు రామకృష్ణ, సిఐటియు నాయకులు సర్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ, పూర్తిస్థాయిలో లేబర్ కోట్లు అమల్లోకి రాకముందే జమ్మూ కాశ్మీర్లో 420 యూనియన్ల రిజిస్ట్రేషన్ లను ఆ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసిందని విమర్శించారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోట్లను అమలు చేస్తామని బాహాటంగా ప్రకటించి అమలుకు పూనుకున్నదని వారు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు మంత్రివర్గ సమావేశంలో 8 గంటల పని దినాన్ని పది గంటల పనిదినంగా మార్చిందని రాత్రి షిఫ్టులో మహిళలు పనిచేయాలని నిర్ణయించుతుందని, దేశంలో అనేక రాష్ట్రాల్లో నాలుగు లేబర్ కోడ్ల సాకుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేశారని కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు పరిశీలిస్తున్నారని కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగంగా మారుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక సంఘాల హక్కులను అరిస్తున్నారని కార్మిక చట్టాలను సరళ తరం చేయటం కార్మిక సంఘాలు లేని భారతదేశంలో పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు బహుమానంగా ఇవ్వడం కేంద్ర బిజెపి ప్రభుత్వ యొక్క ప్రధాన ఉద్దేశం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం సమరసిల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోట్లను ముందుకు తెచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయ్మెంట్ను చట్టబద్ధం చేసిందని రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముక్కు తెచ్చిందని ఈ లేబర్ కోట్లు ట్రేడ్ విన్యాలను ఉద్యోగుల కార్మికుల సంఘటన శక్తిని బలహీన పరుస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు యాజమాన్యాలు సర్వీస్ కండిషన్స్ మార్చాలనుకుంటే కార్మిక శాఖకు ముందస్తు నోటీసు ద్వారా తెలియజేయాల్సిన అవసరం లేదని వారు అన్నారు ఆయుశ్రామిక సంబంధాల కోడ్ అమలు అయితే 300 మంది లోపు పనిచేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండా ఎతెచ్చుగా కార్మికుల తొలగించవచ్చని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే స్కీం వర్కర్స్ అంగన్వాడి, ఆశ,మధ్యాహ్నం భోజనం, లేబర్ డిపార్టుమెంటు స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపీఎఫ్ ఈఎస్ఐలు ఈ కోడు అనుమతించకపోవడం చాలా అన్యాయమని వారు అన్నారు. యాజమాన్యాల ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఈఎస్ఐ బలహీన పరుస్తున్నారని వారి విమర్శించారు. ఈ కార్యక్రమంలోటీ యు సీ ఐ రాష్ట్ర నాయకులు సీ వై పుల్లయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి తాటి రాజు, ఐక్య రైతు సంఘం మండల నాయకులు ప్రసాద్, హనుమంతరావు, ప్రగతిశీల మహిళా సంఘం మండల నాయకురాలు అలివేలు, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ )వెంకటేష్, రవి, రమేష్,బాజీ, వెంకటేష్, ఐద్వా నాయకురాలు ఝాన్సీ, సిపిఎం జిల్లా నాయకులు జాజిరి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజబాబు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు అప్పారావు, సిపిఐ మండల కార్యదర్శి యోబు, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు కె ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత దిల్ ఆధ్వర్యంలో




హుజూర్ నగర్//మనప్రజాప్రతినిధి:కె ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత కస్తాల దిల్ ఆధ్వర్యంలో అనాధ శవం కు అంతక్రియలు నిర్వహించారు బిహారి కి చెందిన వ్యక్తి బతుకుజరువు కోసం మఠంపల్లి కి వచ్చి జీవన ఉపాధి కోసం కూలి పని





చేసుకుంటున్నాడు అతడు అకాల మరణం చెందడంతో మఠంపల్లికి చెందిన బాధితులు హుజూర్ నగర్ కె ఎస్ ఆర్ ఫౌండేషన్ అధినేత కస్తాల దిల్ కి ఫోన్ చేసి విషయం చెప్పటం తో దిల్ వెంటనే స్పందించి హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ కి తీసుకురండి అని చెప్పడం జరిగింది దిల్ మాట్లాడుతూ బిహారి చెందిన వ్యక్తి చనిపోవడంతో పోలీస్ శాఖ వారికి విషయం తెలియపరిచి రామస్వామి గుట్ట దగ్గర అంతక్రియలు చేయటం జరిగింది నాతోటి పాలుపంచుకున్న మా టీం కి పోలీస్ శాఖ వారికి మున్సిపాలిటీ వారికి ఏరియా హాస్పటల్ సిబ్బంది కి కె ఎస్ ఆర్ ఫౌండేషన్ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నరేందర్ ,గోపాల్ దాస్,కిరణ్,మున్సిపాలిటీ,జెసిబి డ్రైవర్, శేఖర్ ,ట్రాక్టర్ డ్రైవర్ ,నరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా చేస్తే కఠిన చర్యలు

మనప్రజాప్రతినిధి/ రాజన్నజిల్లా జూలై ,09 :....చాలామంది యువకులు గంజాయి కి అలవాటు పడి వారి చదువును వదిలి వారి బంగారు భవిష్యత్తు ను పాడు చేసుకోవడం జరుగుతుంది అని ముఖ్యంగా ఇల్లంతకుంట మండలములోని పలు గ్రామాల్లో మరియు మండల కేంద్రంలో గంజాయి సరఫరా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని.అలాగే వర్షాలు గత కొన్ని రోజులుగా కురవడం వల్ల వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించడం మంచిదని వర్షపు నీరు గుంతల్లో ఉండడం వలన గుంతలు ఏర్పడక పడి పోవడం వల్ల ప్రమాదాలు జరుగుతుంది కాబట్టి తప్పకుండా హెల్మెట్ ధరించడం మంచిదని అలాగే తల్లి దండ్రులు తమ పిల్లలకు సెల్ ఫోన్ లు ఇవ్వకుండా చూసుకోవాలని కొంతమంది 10వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఫోన్లో ఆన్లైన్ యాప్ లు డౌన్లోడ్ చేసి బెట్టింగ్ లకు పాల్పడుతున్నారు అని అందుకే తల్లి దండ్రులు తమ పిల్లలపై దృష్టి సారించి వారినీ చదువుకునే విధంగా చూసుకోవాలని ద్విచక్ర వాహనము లు ముక్యంగా చిన్న పిల్లలకు మైనర్లకు ఇవ్వరాదని తప్పకుండా ఎవరైనా కూడా లైసెన్స్, ఇన్సూరెన్సో పాటు హెల్మెట్ ధరించి ఉండాలని .ఒకవేళ ప్రమాదం జరిగితే ఇవి అన్ని ఉన్న కూడా లైసెన్స్ లేకుంటే ఇన్సూరెన్ వర్తించదని కాబట్టి వాహనదారులు ఇవి అన్ని కలిగి ఉండాలని ప్రతి రోజు కూడా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని ...అలాగే ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం రెవెన్యూ శాఖ ద్వారా ఇసుక సరఫరా చేస్తుంది కాని కొంతమంది ట్రాక్టర్ల యాజమానులు వాటిని పక్కదారి పట్టించడం జరుగుతుంది అని మా దృష్టి కి రావడం జరిగింది అని ఎవరైనా

# సీ.సీ. కెమెరాను బహుమతి గాఇచ్చిన టీచర్ దంపతులు

మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి:భూంపల్లి ప్రాథమిక పాఠశాలకు సీ.సీ.కెమరాను బహుమతి గాఇచ్చిన టీచర్ దంపతులు! భూంపల్లి: సిద్దిపేట జిల్లాఅక్బర్ పేట–భూంపల్లిమండలం భూంపల్లి గ్రామవాస్తవ్యులు కమ్మరి హరికృష్ణ రాధపద్మజ దంపతులుబుధవారం రోజున తమస్వంత ఖర్చులతో భూంపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు సీ.సీ కెమరాను బహమానంగ ఇవ్వడం జరిగింది. స్కూల్ పరిసరాలు మరియు స్కూల్ ప్రహారీగోడ లోపల అఘంతకుల కోసం నిఘా ఉండడానికి సీ.సీ కెమరా ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలపడం జరిగింది. ఆలోచన చేసి




ఇచ్చినందుకు ప్రాథమిక స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియుగ్రామంలో ఉన్న యువత పాల్గొని అభినందించిశాలువాతో సత్కరించడం జరిగింది.విషయం ఏమిటి అనగావీరు ఈద్దరు టీచర్స్ భార్యభర్తలు వీరికి ఉద్యోగం వచ్చినప్పటినుండి వీరు వీరు ఎక్కడ ఎక్కడ ఉద్యోగం చేసినారో అక్కడ గ్రామాలకు పేద పిల్లలకు బుక్స్ కొనియడం పెన్నులు కొనడం బట్టలు కొనియడం బీద పిల్లలకు ఎంతో సాయం చేసుకుంటూ వస్తున్నారు వీరు భూంపల్లి గ్రామానికి చెందినవారు